# ఈ ప్రశ్నకు బదులేది?

★



(రచయిత్రి)

రచన: ఎస్. భవానిరాజ్. బి.ఏ.

అన్నం కలుపుకొని మొదటి ముద్ద నోటిలో పెట్టుకో బోయే సమయంలో అమ్మా నాన్న పిలుపు విని తలెత్తి చూసాను.

ఎదురుగా పదిహేడేళ్ళ సాగర్, పదిహేను సంవత్సరాల దీప్తి.

ఫీజు కట్టేందుకు రేపే ఆఖరి రోజు అన్నాడు సాగర్.

ప్రయత్నిస్తూనే వున్నానురా! కానీ...కానీ!

కానీ ఏమిటమ్మా! రోజు చెప్పేదేగా ఈ మాట విసుగ్గా అన్నాడు.

ఏమి చెయ్యనురా...మన పరిస్థితి...

మన పరిస్థితి ఎప్పుడు బాగుంది కనుక ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోను.

అది కాదురా సాగర్! నా మాట విను.

ఏది కాదమ్మా! మేము పుట్టింది మొదలు అన్నిటికీ ఇబ్బందులేగా! ఏనాడయినా ఒక సరదా, ఒక సినిమా వుందా! మా కనీస అవసరాలు తీర్చలేనప్పుడు మమ్మల్ని ఎందుకు కన్నారు? తీవ్రంగా అంటూ విస విసా వెళ్ళి పొయ్యాడు సాగర్.

ఆ ప్రశ్నకు ఈడ్చి చెంపమీద కొట్టినట్లయింది. కొన్నేళ్ళ క్రితం నాన్నను నేను ప్రశ్నించిన ప్రశ్న ఈనాడు నా పిల్లలు నన్ను ప్రశ్నిస్తున్నారు. చరిత్ర పునరావృతం అవుతూ వుందా? దీనికి బాధ్యులెవరు?

కలిపిన అన్నమును అలాగే వదిలేసి మంచంమీద వాలి పోయాను.

బాధ్యత తెలియకుండా మమ్మల్ని కని ఇప్పుడు ఏడిస్తే ఏం లాభం? గొణుక్కుంటూ వెళ్ళిపోయింది దీప్తి.

నాకు—నీకు బాధ్యత అంటే తెలియదా! నా మనసు స్తబ్దంగా వుండిపోయింది.

O O O

మంజూ! ఏమాలోచించావె నీ పెళ్ళి విషయం?

ఆలోచించను ఏముందే! మరో రెండేళ్ళు వాయిదా వేశాను.

మీ బావ ఇందుకు అంగీకరిస్తాడా?

అంగీకరించకుంటే వేరే అమ్మాయిని చేసుకోమంటాను.

నోర్మూయ్యవే! అతను పెళ్ళిచేసుకోలేకనేగా నీకోసం ఎదురు చూస్తున్నది?

మరేంచెయ్యనే కవితా! అక్కలిద్దరికి పెళ్ళి కావాలికదా!

ఇంకా ఎప్పుడవుతుందే వాళ్ళ పెళ్ళి. నీకు ఎమ్.ఏ. అయి ఆరునెలలు దాటిపోతే.

నాన్న అయినా ఏంచేస్తారు చెప్పు?

ఏదో ఒకటి చెయ్యాలి? లేకుంటే ఇలా ఎంతకాలం?

ఆయనకున్న మూడు ఎకరాలలో మానల్గురికి పెళ్ళి చేస్తాడా! తమ్ముడిని చదివిస్తాడా!

అవేవి చెయ్యలేనప్పుడు ఇంతమందిని ఎందుకుకనాలి?

ఆ ప్రశ్న ఎన్నిసార్లు అడిగానో నాకేగుర్తులేదు కవితా! అయినా వాళ్ళు ఏమిచేస్తారు?

తాతయ్యకు నాన్న ఒకే కొడుకు. వంశోద్ధారకుడుకోసం చూస్తే నల్గురం ఆడపిల్లలం పుట్టాం. చివరతమ్ముడు పుట్టాడట.

వంశోద్ధారకుడు లేడని దూరదృష్టిలేకుండా ఇలాచేస్తే మీ భవిష్యత్తు ఏమిటి?

కొన్ని ప్రశ్నలకు జవాబులుండవు కవితా! మనిషిగా పుట్టినందుకు కుటుంబంపట్ల నాకూ కొన్ని బాధ్యతలున్నాయి. అవితీరేవరకు నేను పెళ్ళిచేసుకోదలచలేదు,

డెవలప్‌మెంట్ డిపెండ్స్ ఆన్ కోఆపరేషన్ బట్ నాట్ ది ఐసోలేషన్.

X X X

వంశీ! నామీద కోపమా!

ఎవరిమీద కోపంవచ్చినా నేనుసాధించ గల్గేది ఏమీ లేదుగా!

అదికాదు వంశీ!

మంజూ! సహనానికి ఒక హద్దు వుంటుంది ఆ హద్దులు దాటి పొమ్మంటే నేనేం చెయ్యాలి?

కొంతకాలం ఓర్పుగావుంటే...

కొంతఅంటే ఎంతని నీవుద్దేశ్యం?

అక్కలకి పెళ్ళి అయ్యేవరకు వంశీ!

ఆ మాట రెండేళ్ళ నుంచి చెబుతున్నావు. కానీ ఒక్కరికైనా అయిందా!


కాకపోవడానికి అత్తమ్మకొంతవరకూ కారణయేగా!

మా అమ్మకారణమా!

అవును ఏనాడైతే పెద్దల నిర్ణయాన్ని కాదని అత్తమ్మ వేరే కులానికి చెందిన మామయ్యను పెళ్ళిచేసుకొందో ఆరోజే మనకుటుంబాల మధ్య 'అగ్ని'రాజు కొంది వంశీ! ఆ 'అగ్గే' జ్వాలలగా మారి అక్కల జీవితాల్ని దహించివేస్తున్నది.

అయితే అమ్మే ఇందుకు పూర్తిగా కారణమంటావా!

అంతాకాకపోయినా కొంతవరకు అత్తమ్మ పాత్రకూడా వుంది. ఇందులో ఈస్థితిలో నేను ఆకడపదాటితే కుటుంబ భవిష్యత్తు 'స్పాయిల్' అవుతుంది. మేమంతా పెళ్ళిచేసు

''కథాంజలి'' జన్మదిన సంచికకు మా శుభాకాంక్షలు !

కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు సిల్కు జంకాళాలు, నూలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్‌హాలు జంకాళాలు ప్రసిద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుచున్నారు.

ఎల్. ఐ. సి. ఏజంటు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

—: తయారించువారు :—

Sri Maduraiveeran Traders,

Mfrs of : Art Silk, Cotton Carpets & Bedsheets,

BEHIND ROYAL THEATRE, BHAVANI-638 301.

కొని వెళ్తే మా తమ్ముడి సంగతేమిటి? వాడిని పూటకుగతి లేసి వాడిలా తయారు చెయ్యాలా!

కానీ మంజూ! ఏళ్లకాలం నువ్వు అక్కడే వుండిపోతే నిన్ను నమ్ముకొన్న నా సంగతేమిటి?

నాకేకాదుగా! నీకూ చెల్లెలువుంది. ఆబాధ్యతలన్నీ నెరవేర్చు. ఆ తర్వాత మనపెళ్ళి

ఇంతేనా ప్రస్తుతానికి నీజవాబు మంజూ!

O my friend!
You ore my sight
You ore my light
You ore my bright
what can I do for you now?
nothing but a smile.

వంశీ! ఆ కవిత ఒకరిదగ్గర చదివాను అదే నాజవాబు.

O O O

అక్కా! రమ్యపెళ్ళి చెడిపోయిందట తెలుసా!

అదిరిపడి చెల్లెలు రవళివైపు చూసాను.

అవును అక్కా! రమ్యవాళ్ళ అక్క క్రిస్టయన్ వ్యక్తిని పెళ్ళిచేసుకొన్న విషయం వారికి ఇప్పుడు తెలిసిందట, అందుకే పెళ్ళి క్యాన్సిల్ అయిపోయిందట. అంతగా అతనిని ఇష్టపడివుంటే చెల్లెలుపెళ్ళి అయ్యాక చేసుకోవాలికానీ ఇలా చేస్తేఎలా?

అమాయకంగా ఆరిందిలా చెప్పుకుపోతున్నది రవళి.

ఆమాటలు వింటున్నంతసేపూ నాపిడికిళ్ళు బిగుసుకు పొయ్యాయి. రెండేళ్ళ తర్వాత పెళ్ళిఅని వంశీకిచ్చినమాటను చెరిపి నాలుగేళ్ళకు వాయిదా వేసుకొన్నాను.

ఒక్కక్షణం వంశీ అమాయకరూపం నాకళ్ళముందు మెదిలింది.

ఆకళ్ళలో నన్ను చేరుకోవాలనే తపన, ఆర్తి నన్ను కదిల్చివేశాయి. కానీ...కానీ నేనేంచెయ్యగలను. 'నువ్వు నాదానివయ్యేసరికి నేను ముసలాడిని అయిపోతానేమో' అని వంశీ అన్న మాటలు ఒకక్షణం గుర్తుకొచ్చాయి.

వంశీ! నువ్వెంత ముసలాడివయినా, నాకు నువ్వు నీకు నేను వుంటాము ఎల్లకాలము. కానీ నాఅక్క చెళ్ళెలకు ఏతోడూ మిగల్చకుండా నేనురాలేను. వారికీ కావాలి అండదండలు అనుకొన్నాను మనసులో.

కళ్యాణమండపం లైట్ల కాంతితో మెరిసిపోతుంది. వేదికకు ఒక పక్కగా నిలబడ్డాను. పెళ్ళికూతురిగా కళకళలాడిపోతున్న రవళి చూడటానికి ఎంతో ముచ్చటిగా వుంది. అక్కలిద్దరు పట్టుచీరల రెపరెపలాడిస్తు అటూఇటూ తిరుగుతున్నారు. రవళి, నా సహాయంతో బి.టెక్ చదివి ఇంజినీరుగా పనిచేస్తున్న తమ్ముడుని చూస్తుంటే మనసు ఆనందంతో నిండింపోయింది. ఏచెల్లెలి భవిష్యత్తుకోసం, ఏ తమ్ముడి భావిజీవితంకోసం పెళ్ళివాయిదా వేశానో ఆకోరిక ఫలించి కళ్ళముందు నిలుస్తుంటే మనిషిగా పుట్టినందుకు ఈ సంతృప్తిచాలదూ!

ఆ సంతృప్తిచాయలను వేరుపరుస్తూ నామనసులో వంశీ మెదిలాడు నన్ను మరచిపోయావా అన్నట్లు.

వంశీనితలచుకోగానే గుండెల్లో బాధసుడులు తిరిగింది. నాబాధ్యతలన్నీ ఈనాటికి తీరాయి వంశీ! నాబాధ్యతల మధ్య నిన్ను బాధపెట్టాను. ఇకా మనకు సుఖాలేచిన్నా! అనుకొన్నాను.

O O O

మంజూ! పిల్లల్ని కనేముందు వాళ్ళపేరిట కనీసం ఐదు వేలయిన డిపాజిట్ చెయ్యాలన్నావు గుర్తుందా!

అవును వంశీ! అది మన కనీసబాధ్యత.

కానీ...కానీ మంజూ ఆడబ్బు చెల్లెలి పెళ్ళికి తీసెయ్యక తప్పలేదు నువ్వు ఏమంటావ్?

నేను ఏంచెప్పగలను ఇంటి బాధ్యతలో పాలుపంచుకొన్ననేను ఈనాడు అతనిని కాదనగలనా! అదిన్యాయమా!

నీయిష్టం వంశీ! రేఖభవిష్యత్తు కోసం ఓఅన్నగానీబాధ తను ప్రేమతో నిర్వర్తించడంకన్నా ఏంకావాలి.

మంజూ! నీకోరికను తీర్చలేకపోతున్నందుకు నామీద కోపంలేదూ?

లేదు. తల అడ్డంగా వూపుతూ అన్నాను.

మంజూ! ఇంతకాలం బాధ్యతలమధ్య నలిగిపోతు నన్ను పట్టించుకోలేదు. కనీసం నిన్ను చూసే అవకాశం కూడా ఇవ్వలేదు. కనిసం ఇప్పుడైనా పెళ్ళికి ఒప్పుకోవా!

పెళ్ళిచేసుకోవాలని నాకూవుంది బావా! కానీ నిర్దుష్టమైన ఆదాయం ఏదీలేకుండా పెళ్ళిచేసుకొని పిల్లల్నికనడం నేరం

కదా! వాళ్ళ కనీసఅవసరాలు తీర్చలేనప్పుడు మరోజీవిని భూమిమీదకు తెచ్చే అధికారం మనకుందా!

మంజూ! మనకున్నంతలో వాళ్ళను పెంచుదాం.నేను చేస్తున్న వ్యాపారం అభివృద్ధి చెందుతుందనే నమ్మకం నాకుంది.

అదికాదుబావా!

ప్లీజ్ మంజూ! ఇంకానన్ను ఆపాలనిచూడకు. ఇలా నావైపు ఒక్కసారిచూడు వేదనగా అన్నాడు.

బావకళ్ళనిండా నీళ్ళు.

ఆర్తిగా బావతలను నాగుండెలకి అదుముకొన్నాను. ప్రపంచంలో వున్నశాంతి అంతా నాఒడిలో దొరికినట్లు నా ఒడిలో తలదాచుకొన్న వంశీని చూస్తూంటే ఏదో తెలియని బాధతో. సంతృప్తితో నాకళ్ళనుంచి నీళ్ళు ధారాపాతంగా కారిపోతున్నాయి.

ఆప్యాయంగా బావతలను నిమురుతున్న నాచేతులు హఠాత్తుగా ఆగిపోయ్యాయి.

వంశీ తలమీద మూడు తెల్లటి వెంట్రుకలు పెరిగిపోతున్న వయోచిహ్నాలుగా నాకళ్ళముందు సాక్షాత్కరించాయి.

ఇంట్లోవారికి న్యాయంచెయ్యగల్గానుకానీ నీకు నిజమైన న్యాయం చేకూర్చలేక పొయ్యాను బావా వేదనగా అన్నాను.

అవేపీపట్టనట్లుగా వంశీ నాఒడిని వదలకుండా నేను వెళ్ళితే మరలా దొరకనేమో అన్నట్లు నాగుండెలలో ఒడిగి పోయాడు.

O O O

గుండెలు అవిసిపోయేలా రోధిస్తున్నాను ఒంటరిగా!

నాఒడిలో సంవత్సరం నిండిన దీప్తి పక్కనే రెండేళ్ళ సాగర్. బిక్కముఖం వేసుకొని చూస్తున్నాడు నా వైపు.

నాజీవితం ఎందుకు ఇలాతయారైందో అర్థంకానిదై పోయింది. ఎవరికోసం పెద్దలందరినీ ఎదురించి వంశీతో వచ్చానో, అతనే ఈలోకాన్ని వదలి వెళ్ళిపొయ్యాడు అని తెలిసి దిక్కులేనిదానిలా ఏడుస్తున్న నన్ను ఓదార్చేదెవరు?

చిన్నతనం నుంచి బరువు బాధ్యతలు, పెళ్ళి అయ్యాక కూడా శాంతి లేదన్నట్లుగా వంశీనాకు దూరమై పోయాడు.

తెల్లచీరకట్టుకొని ముఖాన బొట్టులేకుండా విధవనై నువ్వు జీవితం గడుపుతూంటే చూడాలినేను అన్నచెల్లెలు మాటలు నాచెవులలో మారుమ్రోగుతున్నాయి. వంశీని చేసుకొంటున్నాననే కసితో రవళి అనాథన్న మాటలు ఈనాడు సజీవమూర్తులై నిలచాయి.

కష్టాలు అనుభవించడానికి భగవంతుడునన్ను పుట్టించాడేమో!

దేవుడంటే నమ్మనినేను ఇలా అనుకొన్నందుకు నిరాశ, నిర్లిప్తతతో కూడిన పేలవమైన నవ్వు నా అధరాలపై మెరిసింది.

'పిల్లల కనీస అవసరాలు తీర్చలేనప్పుడు వాళ్ళను కనడమెందుకు? పశువులు కూడా కంటాయిఅలా అయితే' అన్న రవళిమాటలు హోరెత్తిపోతున్నాయి నామెదడులో.

సాగర్, దీప్తిలు నాజీవితానికి పెద్దక్వశ్చన్ మార్కులు?

ఎలా...ఎలా వీళ్ళను ఇబ్బంది లేకుండా పెంచాలి.

ఎలా...ఎలా...ఎలా...ఎలా!

O O O

ఆలోచనలు వదిలిలేచి కూర్చొన్నాను. ఎదురుగా దీప్తి అన్నం కలిపి తీసుకొచ్చింది.

ఒక్క ముద్దతినమ్మా! అన్నయ్య తెలియక అన్నాడు. ఏడుస్తూ అన్నది.

తలెత్తి చూసాను. బాధతో తల దించుకొన్న సాగర్!

అమ్మా! అన్నంతినవా! నాభుజాలమీద తలవాల్చి వేదనగా ప్రశ్నిస్తున్నాడు సాగర్!

రెండుముద్దలు అన్నం తిని లేచాను. ఇన్ని సంవత్సరాలుగా మమ్మల్ని పోషిస్తున్న కుట్టుమిషన్ నన్ను ఆహ్వానిస్తున్నది రేపటి ఫీజుకు డబ్బులు సంపాదించను ఆస్మాత్ అవస్థపడుతూ బట్టలు కుట్టడానికి ఉపక్రమించాను.

అమ్మా! మమ్మల్ని క్షమించమ్మా! తప్పుఅయిపోయింది. ఒక్కసారినవ్వమ్మా! అర్థిస్తున్నట్లుగావున్న పిల్లల చూపులు, మాటలు.

తప్పుమీది కాదునాన్నా! అన్నాను నవ్వుతూ! ఆ నవ్వు వెనుక ఎవరు దీనికి బాధ్యులు అనే భావంవుంది. ఈ ప్రశ్నకు బదులేది అని నాగుండెలు ఘోషిస్తున్నాయి. ఈ ప్రశ్నకు బదులులేదీ అని నన్ను ప్రశ్నించుకొంటూ ఏడుస్తూ నవ్వుతున్నాను, నవ్వుతూ ఏడుస్తున్నాను హిస్టీరియా పేషెంటులా!